ప్రభాత ఉదయం

తెలుగు దినపత్రిక

ఓటుకు నోటు కేసు విచారణ వాయిదా

జూలై చివరి వారానికి వాయిదా వేసిన సుప్రీం

2లో..

సంపుటి: 2 | సంచిక: 24 | పేజీలు: 4 | వెల: రూ.3/- | శనివారం 4 మే 2024 | ఎడిటర్: కోట్ల చంద్రకాంత్

పదేళ్లుగా మోడీ చేసిందేమీ లేదు

విభజన హామీలు
తుంగలో తొక్కారు
బయ్యారం ఉక్కు, కోచ్ ఫ్యాక్టరీ తరలింపు
బిజెపి ఎజెండాలో రాజ్యాంగం రద్దు..రిజర్వేషన్ల రద్దు
కులగణన చేపట్టకుండా చేయడంలో ఆంతర్యమిదే
400 సీట్ల వెనక భారీ కుట్ర
లక్షల కోట్ల నిధులు గుజరాత్‌కు తరలింపు
రిజర్వేషన్లు ఉండాలంటే కాంగ్రెస్ గెలవాలి
ధర్మపురి సభలో సిఎం రేవంత్ రెడ్డి పిలుపు

ధర్మపురి, మే 3 (ప్రభాత ఉదయం): పదేళ్లుగా మోడీ తెలంగాణకు చేసిందేమీ లేదని..రేపు మరేదో చేస్తారన్న ఆశా లేదని ప్రధాని మోదీపై సీఎం రేవంత్ రెడ్డి విమర్శలు గుప్పించారు. రాజ్యాంగాన్ని మార్చడం, రిజర్వేషన్లను రద్దచేయడమే లక్ష్యంగా బిజెపి పనిచేస్తోందని అన్నారు. అందుకే కులగణన, జనాభా లెక్కల సేకరణ గత పదేళ్లుగా చేపట్టలేదని రేవంత్ రెడ్డి అన్నారు. బిజెపి ఎజెండా మేరకు ముందుకు సాగుతోందని సిఎం విమర్శలు చేశారు. ధర్మపురిలో జరిగిన జనజాతర సభలో సిఎం మాట్లాడారు.పెద్దపల్లి కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణకు మద్దతుగా ధర్మపురిలో నిర్వహించిన జనజాతర సభలో సీఎం ప్రసంగించారు. మోదీ వాట్సప్ యూనివర్సిటీని నడుపుతున్నారని విమర్శించారు. కిషన్ రెడ్డి మంత్రిగా ఉండి తెలంగాణకు ఏం తెచ్చారని ప్రశ్నించారు. బయ్యారం ఉక్కు, వరంగల్ రైల్వే కోచ్ ఏం చేశారని నిలదీశారు. అబద్దాల పోటి పెడితే బీజేపీ నేతలతో ఎవ్వరూ పోటీ పడలేరని విమర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజేపీ నేతలు అబద్దాలు చెప్పడంలో పీహెడీ చేశారని ఆరోపించారు. తెలంగాణకు ఏం చేయని బీజేపీ లక్షల కోట్ల నిధులు గుజరాత్ కు తీసుకెళ్లారని ఆరోపించారు. పదేళ్లు ప్రధానిగా ఉన్న నరేంద్ర మోదీ మూడోసారి అధికారంలోకి రావాలని 400 సీట్లు కావాలని అడుగుతున్నారని చెప్పారు. ఆ 400 సీట్లు రాజ్యాంగాన్ని మార్చడం కోసమే అడుగుతున్నారని ఆరోపించారు. రిజర్వేషన్లు రద్దు చేయాలని బీజేపీ చూస్తుందని అందుకే 8 రాష్ట్రాల ప్రభుత్వాలను పడగొట్టారని తెలిపారు. 2021లో ఎందుకు జనాభా లెక్కలు చేయలేదని ప్రశ్నించారు. రిజర్వేషన్లు రద్దు చేసే అధికారం మీకు ఎవరిచ్చారని నిలదీశారు. గాంధీ కుటుంబానికి పదవులపై వ్యామోహం లేదని చెప్పారు. రాహుల్ గాంధీ ప్రధాని అయితే కానీ రిజర్వేషన్లు ఉండవని చెప్పారు. ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్లు పెంచడమే కాకుండా బలహీనవర్గాల కులగణన కాంగ్రెస్ చేస్తుందని చెప్పారు. రిజర్వేషన్లే ప్రధాన అంశంగా లోక్‌సభ ఎన్నికలు జరుగుతున్నాయని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. నేతకాని కార్పొరేషన్, సింగరేణి సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. లోక్‌సభ ఎన్నికల్లో భారాసకు ఓటు అడిగే నైతిక హక్కు లేదన్నారు. పోటీ చేసే అభ్యర్థి లేక .. ధర్మపురి ప్రజలు తిరస్కరించిన కొప్పుల ఈశ్వర్‌నే మళ్లీ ఎంపీ అభ్యర్థిగా భారాస నిలబెట్టిందని ఆక్షేపించారు. భాజపా నేతలు నోరు తెరిస్తే అబద్దాలు చెబుతున్నారని మండిపడ్డారు. మోదీ వాట్సాప్ వర్సిటీలో అన్నీ

..మిగతా 2లో

బస్సు యాత్రతో బిజెపి, కాంగ్రెస్‌లో వణుకు

అందుకే ఇద్దరు ఒక్కటై నాపై నిషేధం విధించారు
సమస్యలపై నిలదీస్తుంటే నీళ్లు నములుతున్నారు
అమిత్ షా ప్రచారాలపై ఇసి ఎందుకు ఆంక్షలు పెట్టదు
రామగుండం నుంచి బస్సుయాత్ర ప్రారంభించిన కెసిఆర్

రామగుండం, మే 3 (ప్రభాత ఉదయం): నా బస్సు యాత్రతో కాంగ్రెస్, బీజేపీ నేతల గుండెలు వణుకుతున్నాయని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అన్నారు. ఇద్దరు కుమ్మక్కై నన్ను నిలువరించాలని నా ప్రచారంపై నిషేధం విధించారు అని కేసీఆర్ తెలిపారు. పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలోని రామగుండంలో నిర్వహించిన రోడ్ షోలో కేసీఆర్ పాల్గొని ప్రసంగించారు. 48 గంటల తర్వాత నిషేధించబడిన నా గొంతు మళ్లీ మాట్లాడుతుంది. నేను ఏం చేశానని నా గొంతును ఆపారు. ఎందుకోసం నా గొంతను నొక్కేశారు. ఈ రాష్ట్రంలో చేనేత కార్మికులకు ఆర్డర్లు ఇవ్వడం లేదని, గత ప్రభుత్వం ఇచ్చిన ఆర్డర్ల బిల్లులు చెల్లించడం లేదని, నేతన్నలు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని బీఆర్ఎస్ నేతలు ప్రశ్నిస్తే.. మీరు మొన్నటిదాకా దొబ్బితన్నది చాలాదా..? అని కాంగ్రెస్ నాయకుడు మాట్లాడిండు. నిరోధ్‌లు, పాపడాలు అమ్ముకోండి అని ఆ కాంగ్రెస్ నేత మాట్లాడారు. చేనేత కార్మికులంటే అలకగా కనబడుతున్నారా..? అని కోపంలో ఒక మాట మాట్లాడాను. రూ. 370 కోట్ల బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయని, వాటిని విడుదల చేయాలని అడిగితే నిరోధ్‌లు అమ్ముకోండి అంటే కోపంతో ఒక మాట అన్నాను అని

..మిగతా 2లో

సబితా ఇంద్రారెడ్డి

అక్కగా చెబుతున్నా... సంస్కారవంతంగా మాట్లాడు.

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి హితవు
సీఎం వాడుతున్న భాషపై అభ్యంతరం

రాజేంద్రనగర్, మే3(ప్రభాత ఉదయం):'ఓ అక్కగా చెబుతున్నా. మహిళల గురించి ప్రస్తావించాలనుకుంటే బాధ్యతగా, సంస్కారవంతంగా మాట్లాడాలి' అని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి సీఎం రేవంత్‌రెడ్డికి సూచించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం వికారాబాద్ జిల్లా ధారూరుకు వచ్చిన ఆమె మీడియాతో మాట్లాడారు. గద్వాలలో బీజేపీ ఎంపీ అభ్యర్థి డీకే అరుణను తొక్కుకుంటూ పోతామని సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడడం, తన గురించీ ప్రస్తావిస్తూ.. 'మా అక్క పొద్దునో మాట. రాత్రో మాట మాట్లాడుతారు' అని వ్యాఖ్యానించడం సరికాదని అన్నారు. 'ఇంటికి పోయి నా మరదలు గీతను అడుగు. నేను ఎట్ల మాట్లాడుతానో చెబుతుంది' అని రేవంత్‌ను ఉద్దేశించి అన్నారు. మహిళల గురించి మాట్లాడేటప్పుడు జాగ్రత్తగా వ్యాఖ్యలు చేయాలని సూచించారు.

సీఎం రేవంత్ సవాల్ స్వీకరిస్తున్నా

ఆరు గ్యారెంటీలు..రుణమాఫీ చేయాల్సిందే
అప్పుడే రాజీనామాతో సిద్ధంగా ఉంటా
సిద్దిపేటలో సిఎం రేవంత్‌కు సన్మానం చేస్తా
సిద్దిపేట బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు

సిద్దిపేట,మే 3 (ప్రభాత ఉదయం): సీఎం రేవంత్ రెడ్డి సవాల్‌ను స్వీకరిస్తున్నట్లు మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు మరోసారి స్పష్టం చేశారు. పంద్రాగస్టులోగా ఆరు గ్యారెంటీలు, రూ. 2 లక్షల రుణమాఫీ అమలు చేస్తే.. రాజీనామా చేస్తానని ఆయన తేల్చిచెప్పారు. సిద్దిపేటలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో హరీశ్‌రావు మాట్లాడారు.కాంగ్రెస్ బాండ్ పేపర్ బౌన్స్ అయిందన్నారు. ఇచ్చిన మాట నిలబెట్టుకోకపోతే సీఎం రేవంత్ రెడ్డి రాజీనామా చేస్తారా..? అని హరీశ్‌రావు ప్రశ్నించారు.ప్రెస్ అకాడమీ చైర్మన్ వద్ద ఇద్దరి రాజీనామాలు ఉంచుదాం. రేవంత్ రెడ్డి రాజీనామా లేఖ ఇచ్చిన 10 నిమిషాల్లోనే

..మిగతా 2లో

వీడియో కాన్ఫరెన్స్ వద్దు

నేరుగా విచారణకు హాజరవుతా : కవిత

న్యూఢిల్లీ, మే 3 (ప్రభాత ఉదయం): ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న బీఆర్ఎస్ నాయకురాలు, ఎమ్మెల్సీ కవిత జ్యూడీషియల్ కస్టడీ మే 7వ తేదీతో ముగియనుంది. దీంతో ఆమెను అధికారులు కోర్టు ముందు హాజరుపరచనున్నారు. అయితే, తనను కోర్టుకు నేరుగా హాజరుపరచాలని.. వీడియో కాన్ఫరెన్స్ వద్దని కోర్టును కవిత కోరారు. ఈ మేరకు కోర్టుకు దరఖాస్తు చేసుకున్నారు. ఢిల్లీ మద్యం పాలసీ కుంభకోణం కేసులో ఎమ్మెల్సీ కవిత విచారణ ఖైదీగా తీహార్ జైల్లో జ్యూడీషియల్ కస్టడీలో ఉన్నారు. అయితే, గతంలో కస్టడీ ముగిసినప్పుడు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆమెను అధికారులు కోర్టు ధర్మాసనం ఎదుట హాజరుపరిచారు . ఇప్పుడు కూడా వీడియో కాన్ఫరెన్స్ ద్వారా

..మిగతా 2లో

నేడు నర్మాడలో కొండా విశ్వేశ్వర్ రెడ్డి పర్యటన

బుక్క వేణుగోపాల్ .

శంషాబాద్, మే3 (ప్రభాత ఉదయం) చేవెళ్ల నియోజకవర్గం భారతీయ జనతా పార్టీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి శనివారం ఉదయం నర్మాడ గ్రామంలో జరిగే ఎన్నికల ప్రచార కార్యక్రమంలో పాల్గొననున్నారని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బుక్క వేణుగోపాల్ తెలిపారు. గడపగడపకు తిరిగి

..మిగతా 3లో

కేసీఆర్ ఆదేశాల మేరకే..

ఫోన్ ట్యాపింగ్‌లో సంచలన విషయాలు
పదేపదే కేసీఆర్ పేరును ప్రస్తావించిన రాధాకిషన్ రావు

హైదరాబాద్, మే 3 (ప్రభాత ఉదయం): టాస్క్ ఫోర్స్ మాజీ డీసీపీ రాధా కిషన్‌రావు వాంగ్మూలంలో సంచలన విషయాలు వెలుగు చూశాయి. రాధా కిషన్ రావు వాంగ్మూలంలో మాజీ సీఎం కేసీఆర్ పేరును పలుమార్లు ప్రస్తావించినట్టు తెలుస్తోంది. టాస్క్ ఫోర్స్ డీసీపీ నియామకంలో ప్రభాకర్ రావు పాత్ర కీలకమని వెల్లడించినట్టు

..మిగతా 2లో

పదేళ్లుగా మోడీ చేసిందేమీ లేదు

మొదటి పేజీ తరువాయి...

అబద్దాలే ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. పదేళ్లు దేశ ప్రధానిగా ఉన్న మోదీ, ఐదేళ్లు కేంద్రమంత్రిగా ఉన్న కిషన్‌రెడ్డి రాష్ట్రానికి ఏం చేశారో చెప్పాలని డిమాండ్ చేశారు. విభజనచట్టంలో సోనియాగాంధీ ఇచ్చిన బయ్యారం ఉక్కు కర్మాగారాన్ని కాలగర్భంలో కలిపేశారన్నారు. కాజీపేటకు ఇచ్చిన రైల్వే కోచ్ ఫ్యాక్టరీని లాతూర్‌కు తరలించుకుపోయారని ఆరోపించారు. నాలుగువేల మెగావాట్ల సామర్థ్యంలో ఎన్‌టీపీసీ విద్యుత్ ఉత్పత్తి సంస్థను నిర్మించాల్సింది. పదేళ్లలో 1600 మెగావాట్లతో నిర్మించారు. రంగారెడ్డి జిల్లాకు ఐటీఐఆర్ కారిడార్‌ను సోనియాగాంధీ ఇస్తే దానిని రద్దు చేశారు. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టును జాతీయ ప్రాజెక్టుగా గుర్తించకుండా మొండి చేయి చూపించారు. గిరిజన యూనివర్సిటీ, ఐఐటీ, ఐఐఎం ఇలా చెప్పుకొంటూ పోతే పెద్ద జాబితానే ఉంది. గుజరాత్‌కు మాత్రం బుల్లెట్ రైలు, సబర్మతి రివర్ ఫ్రంట్ తీసుకెళ్లారు. రూ.లక్ష కోట్ల నిధులు తరలించుకు పోయారు. గుజరాత్‌లో ఉన్నవారేనా? తెలంగాణలోఉన్న వాళ్లు మనుషులు కాదా? ఈ రాష్ట్రంపై భాజపా నేతలు సవతితల్లి ప్రేమ చూపిస్తున్నారని మండిపడ్డారు. కులగణన చేపట్టి.. ఎస్సీ, ఎస్టీ, బీసీ రిజర్వేషన్లు పెంచాలని కాంగ్రెస్ పార్టీ నిర్ణయం తీసుకుంది. రాజ్యాంగాన్ని మార్చి రిజర్వేషన్లు రద్దు చేయాలని భాజపా కుట్ర చేస్తోంది. 400 సీట్లు గెలిస్తే లోక్‌సభలో మూడో వంతు మెజార్టీతో రిజర్వేషన్లు రద్దు చేస్తారు. రిజర్వేషన్ల రద్దుకు దేశంలోని 50శాతం రాష్ట్రాలు ఆమోదించాలి. అందుకే 8 రాష్ట్రాల్లో్ ప్రతిపక్ష పార్టీ ప్రభుత్వాలను పడగొట్టి భాజపా ప్రభుత్వాలను ఏర్పాటు చేసుకున్నారు. భాజపాకు ఓటు వేస్తే రిజర్వేషన్ల రద్దుకు ఉపయోగపడుతుంది. కాంగ్రెస్‌కు ఓటు వేస్తే రిజర్వేషన్లు పెంచేందుకు దోహదపడుతుంది' అని రేవంత్‌రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా కెసిఆర్ పైనా విమర్శలు గుప్పించారు. తెలంగాణ సంపదను దోచుకున్నారని అన్నారు. ఆయన, ఈయన కలిసి తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని

కులగొట్టాలని చూస్తున్నారని ఆరోపించారు. రాష్ట్రంలో పదేండ్లు కాంగ్రెస్ ప్రభుత్వం ఉంటుందని ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణకు బీజేపీ గాడిద గుడ్డు ఇచ్చిందని విమర్శించారు. పాలకుర్తి లిఫ్ట్, రామగుండంలో 800 యూనిట్ల పవర్ జనరేషన్, నేతకాని కార్మికులకు కార్పోరేషన్, మంచిర్యాలలో మల్టీస్పెషలిటీ ఆస్పత్రి ఏర్పాటు చేస్తామని తెలిపారు. వంశీని రెండు లక్షల ఓట్ల మెజారిటీతో గెలిపించండని కోరారు. కార్మికుల కోసం కాకా ఎంతో చేశారని అన్నారు. స్పీకర్ పదవికే శ్రీపాదరావు వన్నె తెచ్చారని గుర్తు చేశారు. విలువలతో కూడుకున్న రాజకీయం చేశారని తెలిపారు. కొప్పుల ఈశ్వర్ కు ఓటు అడిగే నైతక హక్కు లేదని ఆరోపించారు.

బస్సు యాత్రతో బిజెపి, కాంగ్రెస్‌లో వణుకు

మొదటి పేజీ తరువాయి...

కేసీఆర్ తెలిపారు. నేను బస్సు యాత్ర చేపట్టిన తర్వాత కాంగ్రెస్, బీజేపీకి గుండెలు వణుకుతున్నాయి.ఇద్దరు కుమ్మక్కై నిలువరించాలని కుట్ర చేశారు.. ప్రచారంపై బ్యాన్ పెట్టారు. నేను ఇక్కడికి 2 గంటల ముందే ఉంచాను. బ్యాన్ ఉన్నందుకు 8.15 తర్వాత బయటకు వచ్చాను. రాజకీయాల్లో మతం గురించి మాట్లాడటం ఎన్నికల నిబంధనలకు విరుద్ధం. కానీ అమిత్ షా తన చేతిలో దేవుడి బొమ్మ పెట్టుకుని మాట్లాడుతుంటే ఈసీకి కనిపించదు. ప్రధాని మోదీ హిందూవులు ముస్లింలు అని మాట్లాడితే ఈసీకి కనిపించదు. ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలు ఏం చేశావని అడిగితే గుద్లు పీకి గోలీలు ఆడుతాం, పండవెట్టి తొక్కుతాం అని మాట్లాడితే ఈసీకి కనబడదు. చేనేత కార్మికుల పక్షాన మాట్లాడితే ఈ రకంగా బ్యాన్ చేశారు. ఎన్నికల్లో ఏ పార్టీ గెలవాలనేది ప్రజలే నిర్ణయిస్తారు అని కేసీఆర్ పేర్కొన్నారు.

కేసీఆర్ ఆదేశాల మేరకే..

మొదటి పేజీ తరువాయి...

సమాచారం. ఫోన్ ట్యాపింగ్ కేసులో తొలిసారి మాజీ సీఎం కేసీఆర్ పేరు వెలుగులోకి వచ్చింది. కేసీఆర్ కుటుంబ సభ్యులు, పార్టీలో సన్నిహితుల వ్యవహారాలను చక్కబెట్టేందుకు తాము పనిచేశామని రాధా కిషన్ రావు వెల్లడించారు. ఫోన్ ట్యాపింగ్ ద్వారా ప్రణీత్‌రావు వెల్లడించే వివరాల ఆధారంగా రాజకీయ నేతలతో పాటు వారికి ఆర్థికంగా సహాయం చేసే వారిని లొంగదీసుకున్నామని తెలిపారు. సివిల్ తగాదాల్లో సెటిల్మెంట్ చేస్తూ ఎన్నికల సమయంలో వారి నగదును అడ్డుకున్నామని రాధా కిషన్‌రావు తెలిపారు. బీఆర్ఎస్‌కు చెందిన నగదు తరలింపులో తాము సహకరించినట్టు టాస్క్ ఫోర్స్ మాజీ డీసీపీ రాధా కిషన్ రావు వెల్లడించారు. 2017 లో ఎస్సీగా ప్రమోషన్ వచ్చిన తర్వాత టాస్క్‌ఫోర్స్ డీసీపీగా నియమించడంలో ప్రభాకర్ రావు పాత్ర కీలకమని తెలిపారు. బీఆర్ఎస్ పార్టీ కార్యకలాపాలు చక్కదిద్దేందుకే తనను ఏరీ కోరి టాస్క్ ఫోర్స్ డీసీపీగా నియమించినట్టు వెల్లడించారు. టాస్క్ ఫోర్స్ డీసీపీగా నియామకం తర్వాత కేసీఆర్ అత్యంత సన్నిహితుల కార్యకలాపాలను చెక్కబెట్టేవాడినని రాధా కిషన్ రావు తెలిపారు. అధికార పార్టీ నగదు రవాణాకు ప్రణీత్ రావుతో సమన్వయం చేసుకోవాలని ప్రభాకర్ రావు ఆదేశాలు ఇచ్చేవాడని వెల్లడించారు. కేసీఆర్‌కు లబ్ది చేకూరేలా ప్రభాకర్ రావు ప్రత్యేక పనులు తనకు అప్పగించే వాడన్నారు. అడిషనల్ ఎస్పీ భుజంగరావు ప్రతి విషయాన్ని ప్రగతిభవన్‌లో కేసీఆర్‌కు స్వయంగా వెళ్లి సమాచారం ఇచ్చేవాడని రాధా కిషన్ రావు వెల్లడించినట్టు తెలుస్తోంది.

కేజ్రీవాల్ బెయిల్ పిటిషన్ పరిశీలిస్తాం

ఎన్నికల నేపథ్యంలో బెయిల్ పిటిషన్‌పై విచారణ

న్యూఢిల్లీ, మే 3 (ప్రభాత ఉదయం): ఢిల్లీ ముఖ్యమంత్రి కేజీవ్రాల్ కు ఒకవేళ తాత్కాలిక బెయిల్ ఇవ్వాలనుకుంటే ఎలాంటి కండిషన్స్ పెట్టాలో తయారు చేయమని ఈడిని శుక్రవారం సుప్రీంకోర్టు ఆదేశించింది. ఈ విషయాన్ని మే 7న చేపట్టనున్నట్లు కూడా తెలిపింది. మేము బెయిల్ ఇస్తామో లేదో కానీ ఏ పక్షానికి ఆశ్చర్యకరంగా ఉండకుండా చూడాలన్నదే మా ఉద్దేశ్యం అని న్యాయమూర్తులు సంజీవ్ ఖన్నా, దీపాంకర్ దత్తా తో కూడిన ధర్మాసనం తెలిపింది. అంతేకాక బెయిల్ మంజూరు చేస్తామని ఇరు వర్గాలు ముందుగానే అభిప్రాయానికి రాకూడదని కూడా చెప్పింది. దేశ రాజధానిలో ఎన్నికల నేపథ్యంలో అరవింద్ కేజీవ్రాల్ దాఖలు చేసిన మధ్యంతర బెయిల్ అంశంపై వాదనలు వింటామని సుప్రీంకోర్టు పేర్కొంది. ఇందుకు సంబంధించిన పిటిషన్‌ను మే 7న విచారిస్తామని ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ కు తెలిపింది. ఈక్రమంలో విచారణకు సిద్ధమై రావాలని ఈడీ తరపు న్యాయవాదికి సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సంజయ్ ఖన్నా, జస్టిస్ దీపాంకర్ దత్తాలతో కూడిన ధర్మాసనం స్పష్టంచేసింది. 'ఈడీ అరెస్టుకు వ్యతిరేకంగా కేజీవ్రాల్ దాఖలు చేసిన పిటిషన్ విచారణకు సమయం పట్టే అవకాశం ఉంది. అందుకే ఆయన మధ్యంతర బెయిల్ పిటిషన్ విచారణను పరిశీలిస్తాం' అని సుప్రీం ధర్మాసనం వెల్లడించింది. దీనిపై స్పందిస్తూ.. మధ్యంతర బెయిల్ పిటిషన్‌ను తాము వ్యతిరేకిస్తామని ఈడీ తరపున అడిషినల్ సొలిసిటర్ జనరల్ ఎస్‌వీ రాజు పేర్కొన్నారు. దాంతో మరింత స్పష్టతనిచ్చిన ధర్మాసనం.. 'కేవలం పిటిషన్‌ను మాత్రమే విచారిస్తాం, బెయిల్ ఇస్తామని చెప్పడం లేదు. చివరకు బెయిల్ ఇవ్వొచ్చు, ఇవ్వకపోవచ్చు' అని తెలిపింది. ఇందుకు సంబంధించి వాదనల కోసం సిద్ధమై రావాలని ఈడీకి సుప్రీం ధర్మాసనం సూచించింది. మద్యం విధానానికి సంబంధించిన మనీలాండరింగ్ కేసులో మార్చి 21న అరెస్టు అయిన ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజీవ్రాల్.. ప్రస్తుతం తిహాడ్ జైల్లో ఉన్నారు. ఈ క్రమంలో బెయిల్ కోసం ఆయన సుప్రీంకోర్టును ఆశ్రయించారు. లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో మధ్యంతర బెయిల్ మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. దీనిపై స్పందన తెలియజేయాలని ఏప్రిల్ 15న ఈడీకి నోటీసులు జారీ చేసింది.

సీఎం రేవంత్ సవాల్ స్వీకరిస్తున్నా

మొదటి పేజీ తరువాయి...

తన రాజీనామా లేఖ పంపిస్తాను. స్పీకర్ ఫార్మాట్‌లోనే రాజీనామా లేఖ అందజేస్తాను. పంద్రాగస్టు లోగా ఆరు గ్యారెంటీలు, రుణమాఫీ చేస్తే రాజీనామా ఆమోదించుకుంటాను. ఆ తర్వాత సిద్దిపేటకు రేవంత్ రెడ్డిని పిలిపించి శాలువాతో సన్మానం చేస్తానని పేర్కొన్నారు. వందరోజుల్లో ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామని చెప్పిన కాంగ్రెస్ పార్టీ.. ఆ గడువు దాటిపోయినా పత్తా లేదన్నారు. ఇప్పుడేమో పంద్రాగస్టు లోగా చేస్తామని చెబుతున్నారు. పదవుల కోసం చిల్లర రాజకీయాలు చేయడం తనకు అలవాటు లేదన్నారు. రాష్ట్రాన్ని తెచ్చింది సిద్దిపేటనే.. తెలంగాణ రావడానికి కేసీఆరే కారణం. తెలంగాణకు, కేసీఆర్‌కు రేవంత్ రెడ్డి రుణపడి ఉండాలన్నారు. రాష్ట్రంలో అభివృద్ధి జరగలేదని రేవంత్ రెడ్డి చెప్పడం పచ్చి అబద్దం.. ఇది ప్రజలందరికీ తెలుసు అని హరీశ్‌రావు పేర్కొన్నారు.తెలంగాణ తెచ్చిందే సిద్ధిపేట .. సిద్దిపేట లేకుంటే తెలంగాణ వచ్చేది కాదన్నారు. అభివృద్ధి అంతా మెదక్ లోనే జరిగిందన్న సీఎం రేవంత్ రెడ్డి...ఇపుడు సిద్దిపేటకు బీఆర్ఎస్ చేసిందేమి లేదంటున్నారని ధ్వజమెత్తారు. రేవంత్ రెడ్డి సీఎం అయ్యాడంటే సిద్ధిపేట పుణ్యమేనని చెప్పారు. తన చాలెంజ్ ను సీఎం రేవంత్ ఇప్పటికీ స్వీకరించలేదన్నారు. ఆరుగ్యారంటీలు అమలు చేస్తే రాజీనామా చేయడానికి సిద్ధమని మరోసారి చెప్పారు. పదవుల కోసం విలువలు లేని రాజకీయాలు చేయనన్నారు .తన పదవి కంటే ప్రజల మేలే ముఖ్యమన్నారు. రేవంత్ రెడ్డి నాడు బాండ్ పేపర్లు, ఇపుడు గాడ్ ప్రామిస్ లు చేస్తున్నారని చెప్పారు. ఒకరు దేవున్ని చూయించి మరొకరు దేవునిపై ఒట్టేసి ఓట్లడుగుతున్నారని విమర్శించారు. రాష్ట్రంలో రియల్ ఎస్టేట్ రంగం కుదేలయ్యిందన్నారు హరీశ్ రావు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక భూములు విలువ బాగా పడిపోయాయని.. రాష్ట్రం దివాల తీసిందని ముఖ్యమంత్రి అనడంతో పెట్టుబడులు రాకుండా పోయాయన్నారు. దీంతో రాష్ట్ర ఆదాయం పడిపోయిం దన్నారు.

వీడియో కాన్ఫరెన్స్ వద్దు

మొదటి పేజీ తరువాయి...

విచారణకు హాజరుపరిచే అవకాశం ఉంది. దీంతో.. ఈ విచారణకు నేరుగా హాజరుపరచాలని కోరుతూ కోర్టు అప్లికేషన్ పెట్టుకున్నారు. ఈ కేసులో కవిత అరెస్టైనప్పటి నుంచి నాలుగుసార్లు కస్టడీని రౌస్ అవెన్యూ కోర్టు ధర్మాసనం పొడించింది. కోర్టుకు హాజరైన సందర్భంగా కుటుంబ సభ్యులను కలిసే అవకాశం ఏర్పడింది. అయితే, గతంలో కోర్టులో విచారణకు హాజరైన కవిత.. మీడియాతో మాట్లాడారు. ఈ చర్యపై ట్రయల్ కోర్టు జడ్జి ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతో తదుపరి విచారణకు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా హాజరుపరిచారు అధికారులు. కానీ, ఈసారి అలా చేయబోనని.. తనను నేరుగా కోర్టుకు హాజరుపరచాలని కోర్టును కోరారు ఎమ్మెల్సీ కవిత. మరి దీనిపై న్యాయస్థానం ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందనే తెలియాలి.

ఓటుకు నోటు కేసు విచారణ వాయిదా

జూలై చివరి వారానికి వాయిదా వేసిన సుప్రీం

న్యూఢిల్లీ, మే 3 (ప్రభాత ఉదయం): సుప్రీంకోర్టులో ఓటుకు నోటు కేసు విచారణ వాయిదా పడింది. తదుపరి విచారణను జూలై చివరి వారంలో నిర్వహిస్తామని సుప్రీంకోర్టు ధర్మాసనం తెలిపింది. ఓటుకి నోటు కేసు విచారణను మధ్యప్రదేశ్‌కు బదిలీ చేయాలన్న పిటిషన్‌పై కౌంటర్‌ను సీఎం రేవంత్ రెడ్డి, తెలంగాణ ప్రభుత్వం ఫైల్ చేయలేదు. గత విచారణ సందర్భంగా రేవంత్ రెడ్డి, తెలంగాణ ప్రభుత్వం, ప్రతివాదులకు కౌంటర్ దాఖలు చేయాలని అత్యున్నత న్యాయస్థానం నోటీసులు ఇచ్చిన విషయం తెలిసిందే. అయితే రేవంత్ రెడ్డి, తెలంగాణ ప్రభుత్వం కౌంటర్ ఫైల్ చేయకపోవడంతో కేసు విచారణ వాయిదా పడింది. ఓటుకి నోటు కేసు విచారణ మధ్యప్రదేశ్‌కు బదిలీ చేయాలని బీఆర్ఎస్ మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డి పిటిషన్ వేశారు. న్యాయమూర్తులు జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ సతీష్ చంద్ర శర్మ, జస్టిస్ సందీప్ మెహతాలతో కూడిన త్రిసభ్య ధర్మాసనం ఈ కేసును విచారించింది. ఈ కేసు విచారణ తెలంగాణలో కాకుండా మధ్యప్రదేశ్‌లో జరిగేలా బదిలీ చేయాలని ఈ ఏడాది జనవరి 31న బీఆర్ఎస్ నేతలు గుంతకండ్ల జగదీశ్ రెడ్డి, సత్యవతి రాథోడ్, మహ్మద్ అలీ, కల్వకుంట్ల సంజయ్‌లు ట్రాన్స్‌ఫర్ పిటిషన్ దాఖలు చేశారు. గత విచారణ సందర్భంగా ప్రతివాదులుగా ఉన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, తెలంగాణ ప్రభుత్వానికి సుప్రీంకోర్టు నోటీసులు జారీ చేసింది. నాలుగు వారాల్లో కౌంటర్ దాఖలు చేయాలని ఆ సమయంలో ఆదేశించింది. కాగా, విచారణ సందర్భంగా దేశంలో ఇన్ని రాష్ట్రాలు ఉండగా మధ్యప్రదేశ్ కు మాత్రమే ఎందుకు మార్చాలని పిటిషనర్ల తరుపు న్యాయవాదిని ధర్మాసనం ప్రశ్నించింది.

రాయబరేలి, అమేఠీలలో కాంగ్రెస్ నామినేషన్లు

లక్నో, మే 3 (ప్రభాత ఉదయం): రాయబరేలి, అమేఠీ అభ్యర్థులను ప్రకటించడం ఆలస్యం..ఆ ఇద్దరు అభ్యర్థులు శుక్రవారం నామినేషన్లు వేశారు. రాయబరేలిలో రాహుల్ నామినేసన్ వేయగా అగ్రనేతలు తరలివచ్చారు. తల్లి సోనియా వెంటరాగా రాహుల్ నామినేషన్ దాఖలు చేశారు. కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీని రాయ్ బరేలీ నుంచి ఎంపీగా ఎంపిక చేయగా నామినేషన్ దాఖలు చేశారు. జిల్లా మేజిస్ట్రేట్ కార్యాలయంలో నామినేషన్ పత్రాలను సమర్పించారు. రాహుల్ వెంట సోనియా గాంధీ, సోదరి ప్రియాంక గాంధీ, కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, రాబర్ట్ వాద్రా ఉన్నారు. సోనియా గాంధీ రాజ్యసభకు ఎంపిక కావడంతో రాయ్ బరేలీ నుంచి ఈ సారి రాహుల్ పోటీ చేస్తున్నారు. రాయ్‌బరేలీ నుంచి దినేష్ ప్రతాప్ సింగ్‌ను బీజేపీ పోటీకి దింపింది. అయితే ఇక్కడ ప్రియాంక పోటీ చేస్తారని అంతా భావించారు. కానీ ఆమె ఎందుకనో దూరంగా ఉన్నారు. మరోవైపు అమెఠీ నుంచి కిశోరీ లాల్ శర్మ నామినేషన్ వేశారు. ఈ రెండు స్థానాలకు మే 20న ఎన్నికలు జరగనున్నాయి. నామినేషన్లకు శుక్రవారం చివరితేదీ కావడంతో రాహుల్ నామినేషన్ వేశారు. వయోనాడ్ సిట్టింగ్ ఎంపీగా ఉన్న రాహుల్ మరోసారి అక్కడి నుంచే పోటీచేశారు. ఏప్రిల్ 26న అక్కడ పోలింగ్ పూర్తయ్యింది. ఇకపోతే చాలకాలం తరవాత గాంధీయేతరులకు అమేఠీలో టికెట్ ఇచ్చారు. అమేఠీ లోక్‌సభ స్థానం నుంచి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా కిషోరీ లాల్ శర్మ నామినేషన్ వేశారు. శుక్రవారం అమేఠీ రిటర్నింగ్ అధికారికి ఆయన తన నామినేషన్ పత్రాలు సమర్పించారు. అయితే అమేఠీ, రాయ్ బరేలీ నుంచి రాహుల్, ప్రియాంక గాంధీలు బరిలో దిగుతారంటూ నిన్న మొన్నటి వరకు ఊహాగానాలు ఊపందుకొన్నాయి. ఇంకా చెప్పాలంటే.. గాంధీ కుటుంబానికి ఈ రెండు లోక్‌సభ స్థానాలు కంచుకోటలన్న సంగతి అందరికీ తెలిసిందే. ఈ నేపథ్యంలో ఈ రెండు స్థానాల నుంచి వీరిద్దరు బరిలో దిగుతున్నారంటూ... అటు మీడియాలో ఇటు సోషల్ మీడియాలో ఓ ప్రచారం జోరుగా సాగింది. ఈక్రమంలో అమేఠీ, రాయ్‌బరేలీ 'అభ్యర్థుల' ఎంపికపై పార్టీ అధ్యక్షుడు మల్లిఖార్జున్ ఖర్గే కసరత్తు చేస్తున్నారని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత జైరాం రమేష్ బుధవారం ప్రకటించారు. ఆ యా స్థానాలకు అభ్యర్థుల ఎంపిక 24 లేదా 30 గంటల్లో తేలుతుందని ఈ సంధ్భంగా ఆయన స్పష్టం చేశారు. దీంతో గాంధీ కుటుంబానికి అత్యంత సన్నిహితుడిగా పేరున్న కిషోరీ లాల్ శర్మను అమేఠీ ఎంపీ అభ్యర్థిగా కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఎంపిక చేసింది. మరోవైపు రాయ్‌బరేలీ ఎంపీ అభ్యర్థిగా రాహుల్ గాంధీ పోటీ చేయనున్నారని ప్రకటించింది. ఇక కేరళలోని వాయనాడ్ ఎంపీ అభ్యర్థిగా రాహుల్ పోటీకి దిగారు. లోక్‌సభ స్థానానికి ఇప్పటికే ఎన్నికలు జరిగాయి. అయితే అమేఠీ ఎంపీ అభ్యర్థిగా గాంధీ కుటుంబంలోని వ్యక్తిని కాకుండా బయట వ్యక్తిని బరిలో దింపడంతో కాంగ్రెస్ పార్టీపై బీజేపీ అగ్రనేతలు వ్యంగ్య బాణాలు సంధిస్తున్నారు. అమేఠీ నుంచి బరిలో దిగితే ఓటమి తప్పదనే విషయం గాంధీ కుటుంబానికి అర్థమైందని అంటున్నారు.అందుకే వారు మరో స్థానాన్ని ఎంచుకున్నారని బీజేపీ నేతలు విమర్శలు గుప్పిస్తున్నారు. ఆ క్రమంలో గాంధీ కుటుంబంలోని వారిని కాకుండా బయట వ్యక్తిని బరిలో దింపడంతో.. ఎన్నికల ముందే ఓటమి తథ్యమని గాంధీ కుటుంబం అర్థమైందని బీజేపీ నేతలు ఆరోపణలు సంధిస్తున్నారు. ఇక అమేఠీ నుంచి బీజేపీ అభ్యర్థిగా కేంద్ర మంత్రి స్మృతీ ఇరానీ బరిలో దిగారు. గత ఎన్నికల్లో అంటే.. 2019లో ఇదే స్థానం నుంచి బరిలో దిగిన రాహుల్ గాంధీ... స్మృతీ ఇరానీ చేతిలో ఓటమి పాలైన సంగతి తెలిసిందే.

స్కాముల్లో యూపిఎను మించిన మమతా బెనర్జీ

కొల్‌కతా, మే 3 (ప్రభాత ఉదయం) పశ్చిమ బెంగాల్‌లో మమత బెనర్జీ ప్రభుత్వం స్కామ్‌ల్లో రికార్డు సృష్టించిందని ప్రధాని నరేంద్ర మోదీ విమర్శించారు. ఈ ప్రభుత్వంలో వివిధ రంగాల్లో స్కామ్‌లు జరిగాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. పొంజి స్కామ్, బొగ్గు అక్రమ రవాణా స్కామ్, రేషన్ పంపిణీ స్కామ్, ఉద్యోగ నియామకాల స్కామ్‌లు ఈ ప్రభుత్వ హయాంలో చోటు చేసుకున్నాయని ఆయన వివరించారు. 2004 నుంచి 2014 వరకు యూపీఏ ప్రభుత్వ హయాంలో 2జీ స్పెక్ట్రమ్ స్కామ్, కామన్వెల్త్ గేమ్స్ స్కామ్, చివరకు రక్షణ రంగంలో సైతం స్కామ్ జరిగిందని గుర్తు చేశారు. నాటి యూపీఏ ప్రభుత్వ బాటలోనే ఈ మమతా బెనర్జి పయనిస్తుందని ఆరోపించారు. ఇక తృణమూల్ కాంగ్రెస్ పార్టీ నేతల నివాసాలపై కేంద్ర ప్రభుత్వ దర్యాప్తు సంస్థలు జరిపిన దాడుల్లో కోట్లాది రూపాయిల నగదు పట్టుబడిన విషయాన్ని ఈ సందర్భంగా మోదీ గుర్తు చేశారు.అయితే ఈ స్కామ్‌లపై విచారణ జరపాలని కోల్‌కతా హైకోర్టు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చిందని తెలిపారు. అయితే అధికార తృణమూల్ కాంగ్రెస్ పార్టీ నేతలు మాత్రం.. కేంద్రం దర్యాప్తు సంస్థ అధికారులపై ఆరోపణలు గుప్పిస్తున్నారని మండిపడ్డారు. ఈ ఎన్నికల్లో బీజేపీకి అత్యధిక స్థానాల్లో గెలిపించాలని ప్రజలకు ఈ సందర్భంగా మోదీ విజ్ఞప్తి చేశారు. అయితే ఇండియా కుటమిలోని పార్టీల్లోని నేతలకు దూర దృష్టి లేదని విమర్శించారు. మూడు దశాబ్దాల్లో గత ప్రభుత్వాలు కొత్త విద్య విధానాన్నే ప్రవేశ పెట్టలేదని చెప్పారు. కానీ తమ 10 ఏళ్ల పాలనలో దేశంలో అధునిక విద్యా విధానాన్ని ప్రవేశపెట్టామని ప్రధాని మోదీ గుర్తు చేశారు. శుక్రవారం బిర్భం జిల్లాలోని అమోద్ పూర్‌లో బీజేపీ లోక్‌సభ అభ్యర్థులు దేబంత్ భట్టాచార్య, ప్రియా షాకు మద్దతుగా మోదీ ఎన్నికల ప్రచారం నిర్వహించారు.

రోహిత్ వేముల ఆత్మహత్య కేసు విచారణను ముగించిన హైకోర్టు

హైదరాబాద్, మే 3 (ప్రభాత ఉదయం): సెంట్రల్ వర్సిటీ విద్యార్థి రోహిత్ వేముల ఆత్మహత్య కేసు విచారణను తెలంగాణ హైకోర్టు ముగించింది. దీనిపై హైదరాబాద్ సెంట్రల్ యూనివర్శిటీ (హెచ్‌సీయూ) విద్యార్దులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. అందుకు నిరసనగా శుక్రవారం యూనివర్శిటీ వద్ద వారు ఆందోళనకు దిగారు. ఈ ఆందోళనలో పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు. దీంతో హైదరాబాద్ సెంట్రల్ యూనివర్శిటీ వద్ద ఉద్రిక్త వాతావరణం నెలకొంది. పోలీసులు వెంటనే అప్రత్తమై.. యూనివర్శిటీ వద్దకు చేరుకున్నారు. అలాగే అదనపు బలగాలను సైతం అక్కడ మోహరించారు. హెచ్‌సీయూ మాజీ వీసీ పి.అప్పారావు పిటిషన్‌పై హైకోర్టు విచారణను ముగించింది. రోహిత్ వేముల ఆత్మహత్య చేసుకున్నారు. 2016లో ఎఫ్ఐఆర్‌ను కొట్టేయాలంటూ హెచ్‌సీయూ మాజీ వీసీ అప్పారావు.. హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. అయితే రోహిత్ వేముల ఆత్మహత్యతో నాటి వీసీ అప్పారావుకు సంబంధం లేదని గచ్చిబౌలి పోలీసులు స్పష్టం చేశారు. అలాగే రోహిత్ ఆత్మహత్యతో బీజేపీ నేతలు.. బండారు దత్తాత్రేయ, రాంచందర్‌రావు, స్మృతి ఇరానీకి సైతం సంబంధం లేదని పోలీసులు పేర్కొన్నారు. అయితే కులానికి సంబంధించిన సర్టిఫికెట్ విషయంలోనే రోహిత్ వేముల ఆత్మహత్య చేసుకున్నాడని పోలీసులు తమ దర్యాప్తులో తేలిందని స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో గచ్చిబౌలి పోలీసుల తుది నివేదిక ఆధారంగా తెలంగాణ హైకోర్టు వేముల ఆత్మహత్య కేసు విచారణను ముగించింది.

యువజన కాంగ్రెస్ నాయకులు గడపగడపకు వెళ్లి

కాంగ్రెస్ గెలుపు కోసం కృషి చేయాలి

యువజన కాంగ్రెస్ నాయకులనుద్దేశించి మాట్లాడుతున్న చేవెళ్ల పార్లమెంట్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి డాక్టర్ గడ్డం రంజిత్ రెడ్డి

యువజన కాంగ్రెస్ సమావేశంలో మాట్లాడుతున్న బండ్ల గణేష్

చేవెళ్ల కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ గడ్డం రంజిత్ రెడ్డి

బుద్వేల్, మే3(ప్రభాత ఉదయం): సెమీ ఫైనల్స్ లాంటి తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించడం జరిగిందని, ఫైనల్స్ లో తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ విజయం సాధిస్తుందని ఆ పార్టీ చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థి డాక్టర్ రంజిత్ రెడ్డి డిమా వ్యక్తం చేశారు. అత్తాపూర్ ఎస్ఎన్ఆర్ కన్వెన్షన్‌లో శుక్రవారం జరిగిన చేవెళ్ల పార్లమెంట్ యువజన కాంగ్రెస్ ముఖ్య నాయకులు, కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. యువజన కాంగ్రెస్ నాయకులు గడ పగడపకు వెళ్లి కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని పిలుపునిచ్చారు. బీజేపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి తనపై భూకబ్జాలు, దానా కుంభకోణం అంటూ చేస్తున్న ఆరోపణల్లో వాస్తవం లేదన్నారు.ఆయన చేస్తున్న ఆరోపణలను నిరూపించడానికి ఒక వేదిక ఏర్పాటు చేయాలని , ఎక్కడికి రమ్మంటే అక్కడికి వస్తానని దానికి విశ్వేశ్వర్ రెడ్డి సిద్ధమా...? అంటూ సవాల్ విసిరాడు. తెలంగాణలో ఆరు గ్యారంటీలను అమలు చేసి తీరు తామన్నారు. ఇప్పటికే రెండు పూర్తి చేయడం జరిగిందన్నారు . అన్ని వర్గాల సంక్షేమం కోరుకునే పార్టీ కాంగ్రెస్ పార్టీ అన్నారు. యువజన కాంగ్రెస్ నాయకులు ప్రతి ఓటరుని కలిసి దేశంలో, తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేయాలన్నారు.

రంజిత్ రెడ్డి రాముడు... మా వదినే సీత : కాంగ్రెస్ నాయకుడు బండ్ల గణేష్

బీజేపీ నాయకులు జై శ్రీరామ్... జై శ్రీరామ్ అంటున్నారని... మా రంజిత్ రెడ్డి రాముడు లాంటి వారని, మా వదినే సీత అని కాంగ్రెస్ నాయకుడు బండ్ల గణేష్ అన్నారు . రామ సీతలను చేవెళ్ల ఎంపీగా గెలిపించండి అని యువజన కాంగ్రెస్ నాయకుల కరథాల ధ్వనుల మధ్య ఆయన ప్రసంగించారు. మేము రామభక్తులమే... ఆంజనేయ స్వామి భక్తులమే.... వెంకటేశ్వర స్వామి భక్తులమే ...అని గుర్తు చేశారు . మేము ఫక్తు హిందువులమే ...అయినప్పటికీ ముస్లింలను గౌరవిస్తాం, క్రిస్టియన్లను అభిమానిస్తాం అన్నారు. అన్నిటికంటే భారత దేశాన్ని గౌరవిస్తామని, భారతీయులమని గర్వంగా చెప్పుకుంటాం అన్నారు . ప్రతి ఒక్కరు రంజిత్ రెడ్డికి ఓటు వేసి చేవెళ్ల కాంగ్రెస్ ఎంపీగా గెలిపించాలని కోరారు. 24 గంటల పాటు ఎవరు ఫోన్ చేసినా తీసి సమాధానం ఇచ్చే వ్యక్తి రంజిత్ రెడ్డి అని గుర్తు చేశారు . సమావేశంలో తెలంగాణ రాష్ట్ర మైనారిటీ గురుకుల విద్యాసంస్థల వైస్ చైర్మన్ మహ్మద్ ఫహీం ఖురేషి, యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు శివసేన రెడ్డి, యువజన కాంగ్రెస్ ఇంచార్జ్ జీషాన్, బడంగ్పేట్ కార్పొరేషన్ మేయర్ పారిజాత నర్సింహారెడ్డి తో పాటు యువజన కాంగ్రెస్ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

బుద్వేల్‌లో ఇంటింటికి ప్రచారం నిర్వహిస్తూ హస్తం గుర్తుకు ఓటు వేయాలని ఓటర్లను అభ్యర్థిస్తున్న కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు కార్యదర్శి కోరని బాలరాజు

చేవెళ్ల ఎంపీ కాంగ్రెస్ అభ్యర్థి రంజిత్ రెడ్డి విజయం తథ్యం

రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు కోరని బాల్ రాజ్

రాజేంద్రనగర్ మే మే 03(ప్రభాత ఉదయం) 60 ఏండ్ల కాంగ్రెస్ పార్టీ పాలనలో దేశం ఎంతో అభివృద్ధి చెందిందని, ప్రతి పెదవానికి కాంగ్రెస్ జెండా అండగా నిలిచిందని రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు కోరని బాల్ రాజ్ అన్నారు. చేవెళ్ళ లోక్ సభ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డి గెలుపును కాంక్షిస్తూ రాజేంద్రనగర్ సర్కిల్, పరిధిలోని, ఎన్.పి.పి.టి.ఐ, బన్సిలాల్ నగర్, రాజక బస్తీలల్లో ఇంటికి వెళ్లి ప్రచారం చేయడం జరుగుతుందని ఆయన అన్నారు.ఈ ఎన్నికల్లో రంజిత్ రెడ్డిని 3 లక్ష మెజరీతో గెలిపిస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు.ప్రచార కార్యక్రమంలో,మాజీ కౌన్సిలర్ దయానంద్, బుద్వేల్ విలేజ్ ప్రసిడెంట్ కోరని శ్యామ్,కోరని నరేందర్, పెండ్యాల శ్రీధర్,సిహెచ్ అమర్నాథ్,కే.ఎ. సదానంధం,మంద హరికుమార్, తొండుపల్లి అనంత, నర్సింహా,కుమార్, అంశమ్మ,ఝాన్సీ,పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా పాలనకు నిదర్శనం కాంగ్రెస్ ప్రభుత్వం

కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రంజిత్ రెడ్డి కి మీ అమూల్యమైన ఓటు వేయండి

శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజల నమ్మకం నిలబెడుతం, అభివృద్ధికి కృషి చేస్తాం..

శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జగదీశ్వర్ గౌడ్...

కూకట్‌పల్లి, మే 3 (ప్రభాత ఉదయం): ప్రజాపాలనకు నిదర్శనం కాంగ్రెస్ ప్రభుత్వం అని, మీలో ఒక్కడిగా అడుగులో అడుగై నడుస్తామని, ప్రతి కార్యకర్తకు అండగా ఉంటామని శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జగదీశ్వర్ గౌడ్ తెలిపారు. పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆల్విన్ డివిజన్ షంషీగూడ గ్రామంలో స్థానిక కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్, డివిజన్ అధ్యక్షులు, నాయకులతో కలిసి శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి జగదీశ్వర్ గౌడ్ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జగదీశ్వర్ గౌడ్ మాట్లాడుతూ రానున్న ఎంపీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గ అభ్యర్థి గెలుపుకు శేరిలింగంపల్లి నియోజకవర్గం నుంచి భారీ మెజారిటీని అందించి చేవెళ్ల గడ్డపై కాంగ్రెస్ జెండాను నిలపాలని,మీ అమూల్యమైన ఓటు వేయాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో డివిజన్, నాయకులు, మహిళలు, కార్యకర్తలు,యువకులు పాల్గొన్నారు.

చేవెళ్ల ఎంపీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్‌ను గెలిపించండి

శంషాబాద్, మే 3(ప్రభాత్ ఉదయం) చేవెళ్ల పార్లమెంటు నియోజకవర్గం నుండి టిఆర్ఎస్ పార్టీ తరపున పోటీ చేస్తున్న కాసాని జ్ఞానేశ్వర్ ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతూ శుక్ర వారం శంషాబాద్ లొని 11వ వార్డు లో ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. స్థానిక కౌన్సిలర్ పారేపల్లి లావణ్య శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో గడప గడపకు తిరిగి కారు గుర్తు ఓటు వేయాలని ప్రచారం నిర్వహించారు. టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ బలపరిచిన గెలిపించే బాధ్యత కార్యకర్తలపై ఉన్నదని శ్రీనివాస్ గౌడ్ పేర్కొన్నారు. టిఆర్ఎస్ ను గెలిపిస్తేనే ఈ ప్రాంతంలో అభివృద్ధి సాధ్యమైతుందని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి రాచపల్లి సురేష్ కుమార్ పేర్కొన్నారు. కెసిఆర్ నాయకత్వాన్ని బలపరిచాల్సిన అవసరం ఉన్నదని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షులు దొడ్డే పెంటయ్య. కొండ దర్శన్. విశ్వనాథం. శ్రీధర్. రమేష్. నాగరాజ్. రాజు. రాము. నిరంజన్. లక్ష్మయ్య. సుధాకర్. నరేందర్. నాగరాజు. బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

మాట్లాడుతున్న ఎంపీపీ స్నేహ శ్రీధర్ రెడ్డి

మంచినీటి సమస్య రాకుండా చర్యలు తీసుకోండి

ఇటిక్యాల ఎంపీపీ గంగిరెడ్డి స్నేహ శ్రీధర్ రెడ్డి

ఇటిక్యాల, మే3(ప్రభాత ఉదయం) వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకుని ప్రత్యామ్నాయ మార్గాలను ఎంచుకొని గ్రామాలలో మంచినీటి సమస్య రాకుండా చర్యలు తీసుకోవాలని ఇటిక్యాల ఎంపీపీ స్నేహ అధికారులకు సూచించారు. జోగులాంబ గద్వాల జిల్లా ఇటిక్యాల మండల సర్వసభ్య సమావేశం శుక్రవారం ఎంపీపీ స్నేహ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ స్నేహ శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ అధికారులు నిబద్ధతతో పనిచేసి మంచి పేరు తెచ్చుకోవాలని, ప్రజా ప్రతినిధులు ఐదు సంవత్సరాలు మాత్రమే ఉండి ప్రజలకు సేవ చేస్తారని,అధికారులు మాత్రము ఉద్యోగ విరమణ వరకు ప్రజలకు సేవ చేస్తూనే ఉంటారని ఆ ప్రయాణంలో నీతి నిజాయితీగా పనిచేసి ప్రజల మన్ననలు పొందాలని ఆమె అధికారులకు సూచించారు. జడ్పిటిసి హనుమత్ రెడ్డి మాట్లాడుతూ.. అధికారులు అభివృద్ధి పనులలో సర్పంచులను కొన్ని సందర్భాలలో ఇబ్బందులకు గురి చేశారని ఇకముందు అయినా సమస్యలు ఉత్పన్నం కాకుండా చూసుకోవాలని అధికారులకు సూచించారు. ప్రజా ప్రతినిధులుగా ఎన్నికై ఐదు సంవత్సరాలు పూర్తి కావస్తున్నందున ఇదే చివరి సర్వసభ్య సమావేశం అని సహకరించిన ప్రజా ప్రతినిధులకు అధికారులకు కృతజ్ఞతలు తెలియజేస్తూ ఎంపీపీ స్నేహ తోపాటు ఎంపీటీసీలు ఒకింత భావోద్వేగానికి గురయ్యారు. సర్వసభ్య సమావేశానికి సింగిల్ విండో చైర్మన్ రంగారెడ్డి, ఎంపీడీవో మహమ్మద్ అజార్ మోయునిద్దీన్, వివిధ గ్రామాల ఎంపీటీసీలు, వివిధ శాఖల అధికారులు తదితరులు హాజరయ్యారు.

జోగులాంబ గద్వాల జిల్లాను రద్దు చేస్తే మరో ఉద్యమానికి సిద్ధం

పాలన ప్రజలకు చేరువ చేసేందుకే జిల్లాల ఏర్పాటు:గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి

గద్వాల జిల్లా ప్రతినిధి,మే3(ప్రభాత ఉదయం)కొట్లాడి సాధించుకొని తెచ్చుకున్న రాష్ట్రంలో తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో పరిపాలన సౌలభ్యం కొరకు జోగులాంబ గద్వాల జిల్లాను ఏర్పాటు చేసిందని జిల్లాను రద్దు చేస్తే ఉద్యమిస్తామని గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి హెచ్చరించారు.శుక్రవారం గద్వాల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల ఆయన మాట్లాడుతూ... గద్వాల, అలంపూర్ నియోజకవర్గాల సబ్బండ వర్గాల ప్రజల పోరాటం ఫలితంగా 2016 అక్టోబర్ 16వ తేదీన జోగులాంబ గద్వాల జిల్లాను సాధించుకోవడం జరిగిందని అన్నారు. ప్రజలకు పరిపాలన సులభంగా జరిగే విధంగా ప్రతి జిల్లాకు జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎస్పీ కార్యాలయం, మెడికల్ కాలేజీ ఏర్పాటు చేశారన్నారు. కొత్త జిల్లాలను రద్దు చేస్తే ప్రజలకు మునుపటి కష్టాలు మళ్లీ వస్తాయనే ఆందోళన ప్రజల్లో నెలకొన్నది. దీంతోపాటు రాష్ట్ర అభివృద్ధిపై కూడా తీవ్ర ప్రభావం చూపుతుందనే ఆందోళనలు వ్యక్తమవుతున్నాయన్నారు. నాడు కొత్త జిల్లాలను ఏర్పాటు చేయడంతో ఆయా జిల్లాల్లో పట్టణాలు అభివృద్ధి చెందాయని, ఉపాధి అవకాశాలు పెరిగాయని అన్నారు. అప్పుడు కేసీఆర్ సర్కార్ తీసుకున్న నిర్ణయంతో అభివృద్ధి వికేంద్రీకరణ జరిగి రాష్ట్ర అభివృద్ధికి ఎంతో దోహదపడిందన్నారు. తెలంగాణ రాష్ట్రం పిచ్చోడి చేతిలో రాయి మాదిరిగా తయారైందని, రాష్ట్రంలో తుగ్లక్ పాలన నడుస్తున్నదని ఆయన విమర్శించారు. ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన 6 గ్యారంటీల హామీలను అమలు పై, అభివృద్ధి పై దృష్టి పెట్టక కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పాటుచేసిన కొత్త జిల్లాలను రద్దు చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం ప్రజల్లో అలజడి, అల్లకల్లోలం సృష్టిస్తున్నదని పేర్కొన్నారు. జిల్లాలను రద్దు చేస్తానన్న ఆలోచనను వెనక్కు తీసుకోవాలి. లేకపోతే భవిష్యత్తులో మరో ఉద్యమానికి సిద్ధమవుతామని హెచ్చరించారు. జిల్లాలను రద్దు చేసే ఆలోచన మానుకోవాలని, ప్రజా పాలనలో ప్రజలకు ఇచ్చిన హామీలను ఆరు గ్యారెంటీ ల పైన దృష్టి పెట్టి ప్రజలను అభివృద్ధికి కృషి చేయాలని ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వానికి సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ బాబర్, కౌన్సిలర్స్ మురళి, నాగిరెడ్డి, నరహరి శ్రీనివాసులు, గద్వాల టౌన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు గోవిందు, ప్రధాన కార్యదర్శి సాయి శ్యామ్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ నాయకులు కురుమన్న, అన్వర్, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

దేశంలో మాట్లాడుతున్న జైపాల్ రెడ్డి

కార్మికులతో వేటి చాకిరి పనులు చేయిస్తున్న మున్సిపల్ అధికారులు

తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ రంగం ఏఐటీయూసీ కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి

కుత్బుల్లాపూర్,మే3(ప్రభాత ఉదయం) కుత్బుల్లాపూర్ సర్కిల్ పరిధిలో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులతో అధికారులు వెట్టి చాకిరి చేయిస్తున్నారు. షాపూర్ నగర్ ఏఐటీయూసీ కార్యాలయంలో మేడ్చల్ జిల్లా మున్సిపల్ రంగం అధ్యక్షులు చర్లపల్లి రాములు ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశానికి తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ స్టాఫ్ %డ% ఔట్ సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) రాష్ట్ర కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడుతూ కుత్బుల్లాపూర్ గాజులరామారం సర్కిల్ పరిధిలో అధికారులు పారిశుద్ధ్య కార్మికులు విధులు నిర్వహిస్తున్న మహిళల కార్మికులను కూడా నైట్ నిర్వహించాలని కార్మికులపై అధికారులు వేధింపులకు గురి చేస్తున్నారు. లేదంటే మిమ్మల్ని విధుల నుండి తొలగిస్తామని బెదిరిస్తున్నారు. నైట్ డ్యూటీ చేసి హాజరు వేసుకోవడానికి కార్మికులు నాలుగు పూటలు ఇంటి నుండి రావలసి వస్తుంది. నైట్ డ్యూటీ చేసే దగ్గర నే హాజరు తీసుకోవాలి కానీ అధికారులు ఆ విధంగా చేయకుండా మళ్లీ ఉదయం హాజర వేసుకొని మధ్యాహ్నం కూడా హాజరు వేసుకోవడానికి కార్మికులు మళ్ళీ ఇంటి నుండి రావలసి వస్తుంది. నైట్ డ్యూటీ చేస్తే కార్మికులకు ఓటి ఇస్తారా అంటే అదేమీ లేదు. కార్మికులతోటి వెట్టి చాకిరి చేస్తున్నారు. రెండు సర్కిల్ పరిధిలలో 8 గంటల పని విధానాలు అమలు చేయడం లేదు. ఎప్పుడు లేని విదంగా అధికారులు కార్మికుల మీద పనిభారం మోపుతున్నారు. కార్మికులని కట్టు బానిసల్లాగా పని చేయిస్తున్నారు. ఇది బ్రిటిష్ మరియు రజాకర్ల పరిపాలన లాగా ఉంది. పోరాడి సాధించు కున్న కార్మిక హక్కులను గాజులరామారం కుబ్బుల్లాపూర్ సర్కిల్ అధికారులు తుంగలో తొక్కుతున్నారు అధికారుల తీరు మార్చుకోకుంటే ఎన్నికల తరువాత ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఆందోళనల పోరాటాలు నిర్వహిస్తాము అని హెచ్చరించారు.

నేడు నర్సాపూర్‌లో కొండా విశ్వేశ్వర్ రెడ్డి పర్యటన

మొదటి పేజీ తరువాయి...

ప్రచారం నిర్వహించనున్నట్లు తెలిపారు . చేవెళ్ల పార్లమెంటు నియోజకవర్గం నుండి పోటీ చేస్తున్న కొండ విశ్వేశ్వర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించేందుకు చేస్తున్న ఎన్నికల ప్రచారంలో బిజెపి నాయకులు కార్యకర్తలు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని ఆయన సూచించారు. భారత ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వాన్ని బలపరచడం కోసం కొండా విశ్వేశ్వర్ రెడ్డిని గెలిపించాల్సిన అవసరం ఎంతైనా ఉన్నదని బుక్కా వేణుగోపాల్ పేర్కొన్నారు.

బిజెపి మహిళ నాయకురాళ్లతో ఆ పార్టీ రాష్ట్ర నాయకురాలు కొమిరెడ్డి

చేవెళ్లలో కొండా గెలుపు తథ్యం

బిజెపి రాష్ట్ర నాయకురాలు కొమిరెడ్డి ఉమామహేశ్వర్ రెడ్డి

రాజేంద్రనగర్, మే 3(ప్రభాత ఉదయం) చేవెళ్ల ఎంపీ బిజెపి అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి ప్రజాభిమానంతో భారీ మెజార్టీతో విజయం సాధిస్తారని ఆ పార్టీ రాష్ట్ర నాయకురాలు కొమి రెడ్డి ఉమామహేశ్వర్ రెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా జిల్లా బిజెపి కార్యదర్శి ఎం కొమురయ్య, మహిళా నాయకురాళ్ళు ఏం వనిత రెడ్డి, స్వప్న రెడ్డి, సరితా రెడ్డి లత కలిసి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉమామహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ... దేశం యావత్తు ప్రధాని మోడీ నాయకత్వాన్ని మరోసారి కోరుకుంటున్నారన్నారు. గత పదేళ్లలో ఎన్డీఏ ప్రభుత్వం ఆ సమయంలో దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందడంతో పాటు పేద ప్రజల సంక్షేమం కోసం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తూ వారి అభ్యున్నతి కోసం కృషి చేస్తుందన్నారు. తెలంగాణలో బిజెపి పట్ల ప్రజలు ఎంతో ఆదరాభిమానాలు చూపిస్తున్నారని రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో రాష్ట్రంలో అత్యధిక స్థానాలు గెలిచి తీరుతుందన్నారు. ప్రజలు ఆలోచించి చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డిని కమలం గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.

బిజెపి నాయకులకు ఉమామహేశ్వర్ రెడ్డి

ప్రపంచంలో దేశాన్ని అగ్రభాగాన నిలపడమే మోదీ లక్ష్యం: కొండా విశ్వేశ్వర్ రెడ్డి

బుద్వేల్, మే3(ప్రభాత ఉదయం) : 2047 నాటికి భారతదేశాన్ని ప్రపంచంలో అగ్రభాగన నిలపడమే ప్రధాని నరేంద్రమోదీ లక్ష్యమని చేవెళ్ల బీజేపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన రాజేంద్రనగర్ నియోజకవర్గం అత్తాపూర్ డివిజన్ లోని లక్ష్మీనగర్ పార్క్ లో శుక్రవారం మార్నింగ్ వాకర్స్ ను కలుసుకున్నారు. ఈ సందర్భంగా కొండా విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ.. దేశాభివృద్ధి కోసం అహర్నిశలు పాటుపడుతున్న ఏకైక నాయకుడు నరేంద్రమోదీ మాత్రమేన్నారు. దేశాన్ని ఆర్థిక పథంలో నడుపుతున్న మోదీని మరోసారి ప్రధానిని చేయాల్సిన బాధ్యత ప్రజలందరిపై ఉందన్నారు. తొలిసారి ఓటుహక్కును వినియోగించుకోబోతున్న యువతీ, యువకులు తమ అమూల్యమైన ఓటును దేశానికి గర్వకారణంగా నిలుస్తున్న నరేంద్ర మోదీకి మాత్రమే వేయాలని కోరారు.

అత్తాపూర్ లక్ష్మీ నగర్ పార్కులో మార్నింగ్ వాకర్స్ తో మాట్లాడుతున్న బీజేపీ చేవెళ్ల ఎంపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి

వాకర్స్ తో మాట్లాడుతున్న విశ్వేశ్వర్ రెడ్డి

రంజిత్ రెడ్డి కుట్రలు ఎదుర్కొంటా. :

తనను రాజకీయంగా ఎదుర్కొనే దమ్ములేక కాంగ్రెస్ అభ్యర్థి రంజిత్ రెడ్డి కుట్రలు మొదలుపెట్టారని ఆరోపించారు. చేవెళ్ల పార్లమెంట్ ఎన్నికల్లో కొండా విశ్వేశ్వర్ రెడ్డి పేరుగల నలుగురు అభ్యర్థులను నిలబెట్టి ప్రజలను అయోమయానికి గురి చేసే కుట్రలు జరుగుతున్నాయని అన్నారు. రంజిత్ రెడ్డి ఎంత ప్రయత్నించినా తన విజయాన్ని అడ్డుకోలేరని కొండా విశ్వేశ్వర్ రెడ్డి స్పష్టం చేశారు. మార్నింగ్ వాక్ లో రాజేంద్రనగర్ నియోజకవర్గానికి చెందిన బీజేపీ ముఖ్యనాయకులు, కార్యకర్తలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

పాలమూరులో కమల వికాసం ఎవరు ఆపలేరు

పాలమూరు బిజెపి ఎంపీ అభ్యర్థి డీకే అరుణ ప్రచార ర్యాలీలో పాల్గొన్న మక్తల్ అసెంబ్లీ బిజెపి ప్రభారీ బొక్క బాల్ రెడ్డి

ర్యాలీలో మాట్లాడుతున్న బిజెపి అభ్యర్థి డీకే అరుణ

ర్యాలీలో పాల్గొన్న బిజెపి శ్రేణులు

ఎంపీ బిజెపి అభ్యర్థి డీకే అరుణ ఎంపీ అభ్యర్థి డీకే అరుణ గెలుపు పక్కా: మక్తల్ బిజెపి ప్రభారి బొక్క బాల్ రెడ్డి

మక్తల్, మే3(ప్రభాత ఉదయం) పాలమూరు పార్లమెంట్ లో బిజెపి గెలుపును ఎవరు ఆపలేరని ఆ పార్టీ అభ్యర్థి డీకే అరుణ అన్నారు. భారతీయ జనతా పార్టీ మహబూబ్ నగర్ పార్లమెంట్ అభ్యర్థి బిజెపి పార్లమెంట్ అభ్యర్థి డీకే అరుణమ్మ రోడ్ షో మక్తల్ మున్సిపాలిటీ, ఊట్కూర్ మండలం, నర్వ మండలం, ఆత్మకూర్ ,అమర్ చింత , ఆత్మకూర్ మున్సిపాలిటీ మండలాల, వారిగా రోడ్ షో జరిగింది. ఎంపీ అభ్యర్థి డీకే అరుణ రోడ్ షోకు భారీ ఎత్తున కార్యకర్తలు ప్రజలు తరలివచ్చి అరుణమ్మకి బ్రహ్మరథం పట్టారు . కేంద్రంలో రాబోయేది బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వమని మూడోసారి నరేంద్ర మోడీ ప్రధానమంత్రి కావడం ఖాయమన్నారు. పాలమూరులో అరుణమ్మ గెలవడం పక్కా అని ప్రతి ఒక్కరు కోరుకుంటున్నారు పాలమూరు అభివృద్ధి చెందాలంటే నేరుగా నిధులు బిజెపి గెలిస్తేనే అభివృద్ధి సాధ్యమని అరుణమ్మ కోరారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా కర్ణాటక కోలార్ ఎంపీ మునిస్వామి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొండయ్య, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు లక్ష్మీకాంత్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి భాస్కర్ సోమశేఖర్ గౌడ్, కల్లూరి నాగప్ప, పావని మల్లికార్జున్ ,మున్సిపల్ చైర్మన్ కర్ణ స్వామి అసెంబ్లీ కన్వీనర్, బలరామరెడ్డి ఎంపీటీసీ రవీందర్ రెడ్డి బిజెపి సీనియర్ నాయకులు కిసాన్ మోర్చా అధ్యక్షులు నరసింహారెడ్డి యువమోర్చా అధ్యక్షులు భరత్, మక్తల్ టౌన్ అధ్యక్షులు రాజశేఖర్ రెడ్డి, మక్తల్ మండల అధ్యక్షులు లక్ష్మణ్, ఊట్కూర్ మండలాధ్యక్షుడు రమేష్ , అమరచింత మండల అధ్యక్షుడు హరీష్ అమరచింత మున్సిపాలిటీ అధ్యక్షుడు భాస్కర్, ఎం రాజు, మున్సిపల్ కౌన్సిలర్ అశ్విన్ సత్యం, అశోక్ ,నరాల నారాయణ, బీజేవైఎం రాష్ట్ర కార్యదర్శి సుదీప్, కల్పన , ఎంపీటీసీలు ,కౌన్సిలర్లు, మున్సిపల్ చైర్మన్ వైస్ చైర్మన్ ,బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.

కమలం పువ్వు గుర్తుపై ఓటేద్దాం... కొండా విశ్వేశ్వర్ రెడ్డిని గెలిపించుకుందాం

బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు,అసెంబ్లీ ఇంఛార్జి రవికుమార్ యాదవ్

కూకట్‌పల్లి, మే 3 (ప్రభాత ఉదయం) 5 సంవత్సరాలకు ఒకసారి కనిపించే కోడిగుడ్ల దొంగకు, నిత్యం ప్రజాసేవ చేసే మంచి వ్యక్తి కొండా విశ్వేశ్వర్ రెడ్డి కి పోలికా అని శేరిలింగంపల్లి బిజెపి కంటెస్టెడ్ ఎమ్మెల్యే రవికుమార్ యాదవ్ అన్నారు. భారతీయ జనతా పార్టీ ఆదేశాల మేరకు హైదర్ నగర్ డివిజన్ లోని హెచ్ఎంటి కాలనీ రామాలయం టెంపుల్ వద్ద ర్వహించిన స్ట్రీట్ కార్నర్ మీటింగ్ లో ఇంచార్జ్ రామరాజు, వెలగల శ్రీనివాస్ నవీన్ గౌడ్, ఎం.కె దేవ్, కృష్ణంరాజు, సీతారామరాజు, శేషయ్య , వేణుగోపాల్ యాదవ్, వీరు యాదవ్ సైదమ్మ, చారి ,సునీల్ రెడ్డి మరియు బీజేపీ శ్రేణులతో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, బీజేపీ అసెంబ్లీ ఇంఛార్జి రవికుమార్ యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ అత్యధిక స్థానాలలో గెలుస్తుందని జోస్యం చెప్పారు. 5 ఏళ్లకు ఒకసారి కనిపించే కోడిగుడ్ల స్కాం దొంగకు కాంగ్రెస్ పార్టీ టికెట్ సిగ్గుచేటని ఎద్దవా చేశారు. గురువారం జరిగిన సమావేశంలో రేవంత్ రెడ్డి మాట్లాడుతూ కొండా విశ్వేశ్వర్ రెడ్డి ప్రజలకు చేయలేదని అనడం, హాస్యాస్పదం అని అన్నారు. కొవిడ్ సమయంలో గ్రామీణ ప్రాంతాల్లో హాస్పిటలకు ఆక్సిజన్ కాన్సన్ట్రేటర్లు ఇచ్చి సహాయం చేశారు. ఇంట్లోనే శానిటైజర్ ఎలా తయారు చేసుకోవాలని చెప్పి ప్రజలకు అవగాహన కల్పించారు. ఉద్యోగ ఉపాధి కోల్పోయిన ప్రైవేట్ టీచర్లకు లెక్చరర్లకు నిత్యవసరాలు ఇచ్చి సహాయంగా నిలబడ్డారు. పట్టణ ప్రాంతంలో ఉన్న పేదలకు నిత్యవసరాలు ఇచ్చారని తెలిపారు. చేవెళ్లలో యూత్ బిల్లింగ్ కోవిడ్ హాస్పిటల్ గా మార్చి కోవిడ్ బాధితులకు వైద్య సహాయం ఇలా వారు చేసిన ఎన్నో సేవలు ప్రజలందరికీ తెలుసన్నారు. రేపు రాబోయే ఎన్నికల్లో కొండా విశ్వేశ్వర్ రెడ్డి కమలం పువ్వు గుర్తుపై 2 వ నంబర్ పై ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, డివిజన్ నాయకులు, కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

ఈనెల 7న ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ రోడ్ షో

రూట్ మ్యాప్ ను పరిశీలిస్తున్న రోహిత్ చౌదరి, బండి రమేష్

కూకట్‌పల్లి, మే 3 (ప్రభాత ఉదయం) మల్కాజ్గిరి, చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ప్రచారంలో భాగంగా ఈ నెల 7వ తారీఖున ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధి రోడ్ షో లో భాగంగా ఏఐసీసీ ప్రతినిధి రోహిత్ చౌదరి, కూకట్ పల్లి కో ఆర్డినేటర్ వినయ్ రెడ్డి, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్ లు రూట్ మ్యాప్ ను అంబేద్కర్ వై జంక్షన్ నుండి గోకుల్ ప్లాట్స్ చౌరస్తా వరకు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో గొట్టిముక్కల వెంకటేశ్వర రావు, సత్యం శ్రీరంగం, శేరి సతీష్ రెడ్డి, సూరజ్ తివారి, లక్ష్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీలో చేరిన సింగిల్ విండో మాజీ చైర్మన్ సీసల వెంకట్ రెడ్డి

గద్వాల జిల్లా ప్రతినిధి, మే3(ప్రభాత ఉదయం) ధరూర్ మండల సింగిల్ విండో మాజీ చైర్మన్ సీసల వెంకట్ రెడ్డి శుక్రవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. గత అసెంబ్లీ ఎన్నికలలో స్వతంత్రం ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటి చేశారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని జెడ్పీ నివాసంలో జెడ్పి చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరిత సమక్షంలో కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకున్నారు. వారితో పాటి ఆయన కుమారుడు మహానంది రెడ్డి, మరికొందరు నాయకులు పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మధుసూదన్ బాబు, అమరావాయి కృష్ణారెడ్డి,లత్తిపురం వెంకట్రామిరెడ్డి,అల్వాల రాజశేఖరరెడ్డి, నాగేంద్ర యాదవ్,అచ్చన్న గౌడ్ తదితరులు ఉన్నారు.

సరిహద్దులో పకడ్బందీగా తనిఖీలు నిర్వహించాలి

గద్వాల జిల్లా ప్రతినిధి, మే 3(ప్రభాత ఉదయం)తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాల సరిహద్దులో పకడ్బందీగా తనిఖీలు నిర్వహించాలని మహబూబ్ నగర్ జిల్లా ఎక్సైజ్ శాఖ అసిస్టెంట్ కమిషనర్ (ఎన్ఫోర్స్మెంట్) ఏ. విజయ్ భాస్కర్ రెడ్డి అన్నారు. సార్వత్రిక ఎన్నికలలో భాగంగా శుక్రవారం నందిన్నే చెక్ పోస్టు ను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఎన్నికలకు సమయం దగ్గర పడుతున్నందున కర్ణాటక రాష్ట్రం నుంచి వచ్చే వాహనాలను తనిఖీ చేయాలని పోలీసులను ఆదేశించారు. తనిఖీల సమయంలో సిబ్బంది అప్రమత్తంగా ఉండి వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేసి అక్రమ నగదు, మద్యం రవాణాను అరికట్టాలన్నారు. ఓటర్లను ప్రలోభ పెట్టేందుకు నగదు, మద్యంతో పాటు ఇతర విలువైన వస్తువులు తీసుకొని వెళ్తున్నట్లు సమాచారం ఉంటే అధికారులకు గాని, సమీపంలోని పోలీస్ స్టేషన్‌లో గాని వెంటనే సమాచారం అందించాలన్నారు. నిత్యం జాగ్రత్తగా ఉంటూ చెక్ పోస్టుల వద్ద సిబ్బంది విధులు నిర్వహించాలని తెలిపారు. తెలంగాణ రాష్ట్రం లోకి ప్రవేశించే అన్ని వాహనాలను తనిఖీలు చేస్తున్నామని ఓటర్లని ప్రలోభ పెట్టే అక్రమ మద్యం, పరిమితికి మించి కల్గి ఉన్న డబ్బులు స్వాదీనం చేసుకొని సంబంధిత అధికారులకు చెరవేస్తున్నామని నందిన్నె చెక్ పోస్ట్ ఎక్సైజ్ సిఐ టి.లక్ష్మణ్ గౌడ్ తెలిపారు. జిల్లా కలెక్టర్ , ఎక్సైజ్ సూపరింటెండెంట్ డి.అరుణ్ కుమార్ ఆదేశాలు పాటిస్తూ నిరంతరం తనిఖీలు ముమ్మరం చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ శాఖ పోలీసులు, కేటిదొడ్డి పోలీసులు , రెవెన్యూ అధికారులు ఉన్నారు.

మీడియాతో మాట్లాడుతున్న నారాయణ పేట మాజీ ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి

పేట జిల్లా ఉంటదా ఉండదా? స్పష్టమైన హామీ ఇవ్వాలి...!

కొత్త మండలాల ఏర్పాటు ఏమయ్యింది? బెదిరింపు రాజకీయాలు చేయడం ఎంతవరకు సమంజసం జిల్లా పోలీసు కార్యాలయం మరికల్ మండల కాంప్లెక్స్ నిర్మాణ పనులు ఏమయ్యాయి. మాజీ ఎమ్మెల్యే ఎస్ రాజేందర్ రెడ్డి

నారాయణపేట ప్రతినిధి,మే3(ప్రభాత ఉదయం) నారాయణపేట జిల్లా ఉంటదా ఉండదా... జిల్లాలు తీసివేసేందుకు కమిటీ వేశామని పత్రికల్లో వస్తుందని ఈ అంశంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి... నారాయణపేట ఎమ్మెల్యే స్పష్టమైన హామీ ఇవ్వాలని... నారాయణపేట నియోజకవర్గం లో కొత్త మండలాల ఏర్పాటు ఏమయ్యిందని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి ప్రశ్నించారు. స్థానిక పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... బెదిరింపు రాజకీయాలు చేయడం ఎంతవరకు సమంజసమన్నారు. జిల్లా పోలీసు కార్యాలయం నిర్మాణం కోసం టెండర్ ప్రక్రియ ఎందుకు రద్దయింది? మరికల్ మండల కాంప్లెక్స్ నిర్మాణ పనులు ఎందుకు ఆగిపోయాయో సమాధానం ఇవ్వాలన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన ఐదు నెలల్లోనే పాత తెలంగాణగా కరెంటు కోతలు... తాగునీటి ఇబ్బందులు...రైతులకు పెట్టుబడి సహాయం అందక ఇబ్బందులు తప్పడం లేదన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సొంత జిల్లా రద్దు చేస్తామని పత్రికలో వచ్చిన నిర్ణయం పై స్పష్టమైన వైఖరి ప్రజలకు తెలియజేయాలన్నారు. జిల్లా రద్దు చేయడానికి పూనుకుంటే బీఆర్ఎస్ పార్టీ తరఫున ఉద్యమిస్తామన్నారు. జిల్లా ఏర్పాటు అయినందుకే ఎంతోమంది కోట్లు పెట్టి భూములు కొన్నారని... అలాగే వ్యాపారులు కాంప్లెక్సులు నిర్మించుకున్నారన్నారు. ఎంపీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మన్నె శ్రీనివాస్ రెడ్డి విజయం సాధిస్తాడని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రజల వద్దకు వెళ్తే తప్పు చేశామని పశ్చాతాప పడుతున్నట్లు తమతో మాట్లాడుతున్నట్లు చెప్పారు. వరి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు కాకపోవడం వల్ల రైతులు అయోమయ పరిస్థితిలో ఉన్నారని వెంటనే కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి రైతులను ఆదుకోవాలన్నారు. కాంగ్రెస్ అభ్యర్థి వంశీచందర్ రెడ్డి ఓడిపోతే మళ్ళీ ఐదు సంవత్సరాలు కనిపించడని ఎద్దేవా చేశారు. వేపూరి రాములు తదితరులు పాల్గొన్నారు.

రైతుల గురించి మాట్లాడే హక్కు కేవలం బీజేపీకే ఉంది

గద్వాల జిల్లా ప్రతినిధి, మే 3(ప్రభాత ఉదయం)ఈ దేశంలో రైతుల గురించి మాట్లాడే హక్కు కాంగ్రెస్ పార్టీకి లేనేలేదని కేవలం బీజేపీకే ఉందన్ని మాజీ ఎమ్మెల్సీ, బిజేపి నాయకులు జనార్దన్ రెడ్డి స్పష్టం చేశారు. శుక్రవారం గద్వాల పట్టణంలోని డీకే బంగ్లాలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాజీ ఎమ్మెల్సీ జనార్దన్ రెడ్డి మాట్లాడుతూ రైతులకు కిసాన్ సమ్మాన్ కింద పెట్టుబడి నిధులివ్వడం సబ్సిడిపై ఎరువులు అందించి రైతులను ఆదుకుందన్నారు. రైతులు సబ్సిడీ పొందుతున్నారంటే అది కేవలం బీజేపీ పార్టీ వల్లనని 60 సంవత్సరాలు పాలించిన కాంగ్రెస్ పార్టీ ఏ రోజు కూడా రైతులను పట్టించుకోలేదని అన్నారు. రైతులు రుణమాఫీ వచ్చిందంటేనే రైతులు అప్పులు కూరుకొని పోయినారు అంటేనే కాంగ్రెస్ పార్టీ అని ఆ రోజుల్లో ఎరువులు కొనుక్కుందాం అంటే చెప్పులు లైన్ లో పెట్టి తీసుకునేవారని గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ హయాంలో రైతులకు మద్దతు ధర లేదని కేంద్రంలో బీజేపీ వచ్చినాక పది సంవత్సరాల్లో రైతులకు మద్దతు ధర కల్పించారని ఎరువులు విరివిరిగా దొరుకుతున్నాయని అన్నారు. ఓ సామాన్య కుటుంబంలో పుట్టిన దేశప్రధాని మోదీ గత పదేళ్ల తన పాలనలో రైతుల సంక్షేమానికి పెద్దపీట వేశారన్నారు. అందులో భాగంగానే రైతులకు ఏడాదికి రూ.6,000 పెట్టుబడి సాయం, ఎరువుల కొనుగోళ్లపై రూ.25,000 వరకు సబ్సిడి ఇవ్వడం జరిగిందన్నారు. దేశ ప్రధాని మోదీ పదేళ్ల పాలనలో రైతుల సుభిక్షంగా ఉన్నారు. బీజేపీ పార్టీ దేశం కోసం ధర్మం కోసం ప్రాంత అభివృద్ధి కోసం కట్టుబడి ఉందన్నారు. రానున్న ఎన్నికలలో నాగర్ కర్నూల్ పార్లమెంట్ అభ్యర్థి భరత్ ప్రసాద్ ను ఆశీర్వధించి,దేశంలో నరేంద్ర మోదీ నాయకత్వాన్ని బలపర్చాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు రామచంద్ర రెడ్డి, పార్లమెంట్ ఇంచార్జ్ అశోక్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు బండల వెంకటరాముడు, సీనియర్ నాయకులు రాజగోపాల్, జక్కా రఘునందన్, రాజశేఖర్ శర్మ, అనిల్, కౌన్సిలర్ రజక జయశ్రీ,తదితరులు ఉన్నారు..

సీఎం రేవంత్ రెడ్డి సభ ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే జిఎంఆర్

కొత్తకోట, మే3(ప్రభాత ఉదయం)కొత్తకోట టౌన్ , మండలం,పాలమూరు ముద్దు బిడ్డ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శనివారం దేవరకద్ర నియోజకవర్గం కొత్తకోట మండల కేంద్రంలో జరిగే కార్నర్ మీటింగ్ లో పాల్గొనడానికి రాబోతున్న సందర్భంగా ఎలిప్యాడ్ స్థలాన్ని దేవరకద్ర నియోజకవర్గం శాసన సభ్యులు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు , ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి పరిశీలించారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కార్యకర్తలు, పాల్గొన్నారు.

నోరులేని జీవుల దాహం తీర్చుదాం

మూగజీవాల దాహం తీర్చేందుకు మనవంతు సహకారం అందించాలి

గద్వాల జిల్లా ప్రతినిధి, మే 3(ప్రభాత ఉదయం)కాలం వేగంగా కదులుతోంది. ఎండలు మండుతున్నాయి. రోజురోజుకు ఉష్ణోగ్రతల్లో మార్పులు చోటు చేసుకుంటున్నాయి. వేసవి కాలం విపత్కర కాలం. గొంతులు ఎండే కాలం. నోరున్న జీవులతో పాటు నోరులేని జీవాలు కనుమరుగవుతున్నాయి. తాగునీరు లేక తహతహలాడుతూ ప్రాణాలను విడిచిపెడుతున్నాయి. మూగ జీవాలైన వీధి కుక్కలు, పిట్టలు, ఇతర జాతి పక్షుల దాహార్తి తీర్చేందుకు గ్రామాలలో, పట్టణాలలో రహదారుల వెంట, వీధుల్లో నీటి తొట్లను ఏర్పాటు చేసి నోరులేని జీవుల దాహం తీర్చాలని ప్రముఖ సామాజికవేత సుదర్శన్ సూచించారు. పశువులు, పక్షులు మూగజీవాల దాహం తీర్చేందుకు మనవంతు సహకారం అందించాలి- ప్రముఖ సామాజికవేత సుదర్శన్ రాష్ట్రంలో వేసవికాలం ఉష్ణోగ్రతలు పెరుగుతున్న నేపథ్యంలో మూగజీవాలు చుక్క నీటి కోసం మైళ్ళ దూరం ప్రయాణిస్తూ ప్రాణాలు కోల్పోతున్నాయని, పక్షి జాతుల్లో కొన్ని అంతరించిపోవడానికి వేసవి కూడా ఒక కారణమని అధ్యయనాలు వెల్లడిస్తున్నాయని అన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో పక్షులు పశువుల దాహం తీర్చడానికి మన వంతు సహకారం చేయాలని, మన ఇంటి ప్రాంగణంలో గిన్నెలో నీళ్లు ఏర్పాటు చేయాలని కోరారు. ఆయా జిల్లాలోని పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో పశువుల, పక్షుల సంరక్షణకు కావాల్సిన ఆహారం, నీళ్లు, షెల్టర్ ఇతర వైద్య సహకారం అందించేందుకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా పశువుల సంక్షేమ సంస్థలు, పశు ప్రేమికులు వివిధ స్వచ్ఛంద సంస్థల సహకారంతో పెద్ద ఎత్తున అవగాహన కార్యక్రమాలు నిర్వహించి, ప్రతి ఒక్కరూ ఇంటి వద్ద గిన్నెలో నీళ్లు పెట్టడం వల్ల కొంత వాటి దాహార్తిని తీర్చగలుగుతామని పేర్కొన్నారు. ఉదయాన్నే బాల్కనీల్లో పక్షులకు కనపడేలా ఒక ప్లాస్టిక్ గిన్నెలో నీటిని పోసి ఉంచండి. వీలైతే వాటి పక్కన కొన్ని గింజలు కూడా పెడితే సరి. రోజుకు రెండు సార్లు ఆ నీటిని మారిస్తే సరిపోతుంది. ఉదయం సాయంత్రం వేళల్లో పక్షులు ఆహారం వెతుక్కుంటూ గూళ్ల నుంచి బయటకు వస్తాయి. మీకు కుదరనప్పుడు పిల్లల్ని నీరు పెట్టేలా ప్రోత్సహించండి. అలా చేయటం వల్ల ఉపయోగమేంటో వివరించండి. మూగజీవుల పట్ల ప్రేమ, బాధ్యత తెలుస్తుంది.బాల్కనీల్లోనే కాకుండా వీధిలో తిరిగే జంతువుల కోసం ఒక నీటి తొట్టిని ఏర్పాటు చేయండి. ఉదయం, సాయంత్రం దాన్ని నీటితో నింపండి. ఎన్నో మూగజీవుల దాహం తీర్చినవారవుతారు.

Printed and Published **MEKALA DAMODAR REDDY** on behalf of DBC Publications, and Printed at Vanitha Graphics, H.No. 3-3-76/123/21, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy, Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: KOTLA CHANDRA KANTH. "RNI. Title- Code: TELTEL12231**. Cell: 9705231654.